بسم اللہ الرحمٰن الرحیم نحمدہ و نصلی علیٰ رسولہ الکریم وعلیٰ عبدہ المسیح الموعود

**Summary of Friday Sermon Hadzrat Khalifatul Masih V 28.02.2020 (Telugu)**

# ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గొప్ప అనుచరులైన హజ్రత్ ముస్అబ్ బిన్ ఉమైర్ (రజి) సద్గుణముల విశ్వాసభరిత ప్రస్తావన

**హజ్రత్ అమీరుల్ మొమినీన్ ఖలీఫతుల్ మసీహిల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ 28.02.2020 తేదీన - మస్జిద్ ముబారక్, ఇస్లామాబాద్,, ఇంగ్లాండ్‌లో ప్రసంగించిన ఖుత్బా జుమా సారాంశము**

తషహ్హుద్, తఅవ్వుజ్, సూర ఫాతిహా పఠనా నంతరం హుజూరె అన్వర్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ ఇట్లనిరి. నేడు నేను ప్రస్తావించుచు న్న అనుచరుని పేరు హజ్రత్ ముస్అబ్ బిన్ ఉమైర్. హజ్రత్ ముస్అబ్ బిన్ ఉమైర్ ఖురేష్ తెగకు అయిన బనూ అబ్దుద్దార్‌కు చెందిన వారు. హజ్రత్ ముస్అబ్ గారి తండ్రి పేరు ఉమైర్ బిన్ హాషిమ్ కాగా, తల్లి పేరు ఖన్నాస్ లేదా హన్నాస్ బిన్త్ మాలిక్ అని, మక్కాలోని గొప్ప సంపన్నులలో ఆమె ఒకరని చెప్పుకోవడం జరుగు తుంది. హజ్రత్ ముస్అబ్ బిన్ ఉమైర్ తల్లిదండ్రులు వారి పట్ల చాలా ప్రేమాభిమా నాలు చూపించేవారు. హజ్రత్ ముస్అబ్ బిన్ ఉమైర్ గారి తల్లి వారిని చాలా ఉన్నతముగా, సంపన్నుడిగా పెంచి పోషించిరి. వారికి వారు ఖరీదైన దుస్తులు, విలువైన వస్త్రాలను కొనిచ్చే వారు. మరియు హజ్రత్ ముస్అబ్ మక్కాలోని అత్యంత విలువైన సుగంధాలు, సువాసనను వాడేవారు. హజర్ మౌత్ ప్రాంతములో తయారు చేయబడిన హజరమి బూట్లను తొడిగే వారు. హజ్రత్ ముస్అబ్ బిన్ ఉమైర్ గారి భార్య పేరు హమ్నా బిన్తె జహష్.

హజ్రత్ ముస్అబ్ బిన్ ఉమైర్ అతి ప్రాధాన్యత గల అనుచరులలో ఒకరు. ప్రారంభములోనే ఇస్లాంను స్వీకరించిన ప్రారంభీకులలో వీరొకరు. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం దారే అర్కమ్‌లో ప్రచారం చేయుచున్న సమయంలో వీరు ఇస్లాంను స్వీకరించా రు. హజ్రత్ ముస్అబ్ బిన్ ఉమైర్‌కు రెండు ప్రస్థానాలు చేయు భాగ్యము లభించినది. మొదట వారు ఎబిసీనియా వైపు ప్రస్థానం చేయగా, రెండవ సారి మదీనా వైపు ప్రస్థానం చేశారు. హజ్రత్ సఅద్ బిన్ అబీ వఖాస్ ఇలా ఉల్లేఖించారు. హజ్రత్ ముస్అబ్ బిన్ ఉమైర్‌ను విలాసవంతమైన జీవితాన్ని జీవించు నప్పుడు మరియు ఇస్లాం స్వీకరించిన తరువాత జీవించు జీవితాన్ని చూశాను. ఇస్లాం కొరకు వారు ఎన్నో బాధలను అనుభవించారు. ఆ బాధల వలన పాము కూసం వదిలినట్లుగా వారి శరీరం నుండి చర్మం రాలి పోయేది. ఆ తరువాత ఆ చోట నూతన క్రొత్త చర్మము వచ్చేది.

ఒక రోజు ముస్అబ్ బిన్ ఉమైర్ రజి. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం సన్నిధికి వచ్చిరి. అప్పుడు హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం తమ అనుచరులతో కూర్చొని ఉన్నారు. ఆ సమయం లో హజ్రత్ ముస్అబ్ వేసుకున్న దుస్తులకు చర్మముతో అతుకులు వేసి యుండెను. ఆ విలువైన దుస్తుల కాలం ఎక్కడా? మరియు ముసల్మా నుడైన తరువాత అతుకులు వేసిన చొక్కాలు వేసుకొను స్థితి ఎక్కడా? అల్ హందులిల్లాహ్. ప్రపంచీకులకు వారి ప్రపంచం వారికి లభించుగాకా!. నేను మక్కా నగరమంతట ముస్అబ్‌ను మించిన సంపన్నులను, ఉన్నతులను ఆ కాలంలో ఎవరిని చూడ లేదు. వీరు తల్లి దండ్రుల అతి గారాబమైన సంతానం. కాని దేవుని మరియు అతని ప్రవక్త అభిమానం నేడు అతనిని ఈ స్థితికి తీసుక వచ్చింది. వీరు వాటన్నింటిని దేవుని మరియు దేవుని ప్రీతి కొరకు వదులుకున్నారు. హజ్రత్ అలీ ఇలా ఉల్లేఖించారు. మేము రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంతో కలిసి మస్జిద్‌లో కూర్చొని ఉన్నాము. అంతలో ముస్అబ్ బిన్ ఉమైర్ వచ్చారు. వారి శరీరంపై చర్మముతో అతుకులు వేసిన ఒక దుప్పటి గలదు. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం వారినిచూసి వారు గడిపిన విలాస వంతమైన జీవితాన్ని గుర్తుచేసు కోని రోధించారు. ఆ తరువాత రసూలుల్లాహ్ సల్లల్లా హు అలైహి వసల్లం " మీలో ఒకరు ఒక జత దుస్తులను ఉదయం వేళ, మరొక జత దుస్తులను సాయంత్రం వేళ ధరించు కాలంలో మీ పరిస్థితి ఎలా ఉండును?" అని శుభవార్త నిచ్చిరి. అనగా ఎంతటి సంపన్నత ఏర్పడుననగా ఉదయం వేళ ఒక జత దుస్తులను సాయంత్రం వేళ మరొక జత దుస్తువులను ధరించు కాలం వచ్చును. మరల వారిట్లు శుభవార్తని చ్చిరి. వారి ముందు ఒక పళ్ళెములో ఒక రకమైన భోజనమును, మరొక పళ్ళెములో మరొక రకమైన భోజనమును వడ్డించెదరు. అనగా ఆ కాలంలో భోజనం కూడ రకరకాలుగా వడ్డించబడును. అనగా నేడు ఏ విధముగానైతే రకరకాల వంటకాలు చేయబ

డుచున్నవో అదే విధముగా అని అర్థం. కాబాపై ఏ విధముగా దుప్పటి కప్పబడునో అదే విధముగా మీరు కూడ మీ గృహాలపై దుప్పటి కప్పుకొందురు. చాలా విలువైన పరదాలను వాడుకుంటారు. పూర్తిగా నేటి కాలపు దృశ్యాలు. లేదా తరువాత కాలంలో ముసల్మానులకు లభించినటు వంటి విలాసవంతమైన జీవితాన్ని గూర్చి తెలుపడం జరిగింది. అప్పుడు అనుచరులు ఓ రసూలుల్లాహ్! సల్లల్లాహు అలైహి వసల్లం ఆ కాలంలో మేము నేటి కన్న బాగుగా ఉంటామా?. ఆరాధనాల కొరకు చాలా సమయం లభించునా? అని విన్నవించుకొనిరి. ఎందుకంటే పుట్టకోటి కొరకు ఎక్కువ సమయం కష్టపడవలసిన అవసరముండదు. అందుకు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వస్లలం అలా కాదు. రాబోవు రోజుల కన్న ఈ రోజులే మంచివి. మీ స్థితులు, మీ ఆరాధన ప్రామాణికాలు రాబోవు కాలము ముసల్మానుల కంటే ఎంతో గొప్పవిగా ఉండునని తెలిపిరి.

మొదటి బైఅతే అక్బా సందర్భములో మదీనా నుండి వచ్చిన 12 మంది రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం చేతిలో బైఅత్ చేశారు. వారు మదీనాకు తిరిగి వెళ్ళుచుండగా నబీయే కరీం సల్లల్లాహు అలైహి వసల్లం హజ్రత్ ముస్అబ్ బిన్ ఉమైర్‌ను వారికి ఖుర్ఆన్ పఠనమును, ఇస్లామీయ బోధనలను నేర్పించుటకు వారితో సాగనంపారు. మదీనాలో హజ్రత్ ముస్అబ్ గారు హజ్రత్ అస్అద్ బిన్ జరార గారి గృహములో బస చేశారు. కాని తరువాత హజ్రత్ సఅద్ బిన్ మఅజ్ గారి ఇంటికి వెళ్ళిపోయారు. హజ్రత్ బరాఅ బిన్ ఆజిబ్ ఇలా ఉల్లేఖించిరి. నబియే కరీం సల్లల్లాహు అలైహి వసల్లం ముహాజిర్ అనుచరులలో అందరి కన్న ముందుగా మదీనాకు ముస్అబ్ బిన్ ఉమైర్ మరియు ఇబ్నే ఉమ్మే మక్తూమ్ గార్లు వచ్చారు. మదీనాకు చేరుకున్న తరువాత ఆ ఇరువురు అనుచరులు మాకు ఖుర్ఆన్ మజీద్ పఠనమును నేర్పించడం ప్రారంభించారు. ఆ తరువాత అమ్మార్ రజియల్లాహు అనుహు, బిలాల్ రజియల్లాహు అనుహు, సఅద్ రజియల్లాహు అనుహు, హజ్రత్ ఉమర్ బిన్ ఖత్తాబ్ రజియల్లాహు అనుహులు కూడ కలసి వచ్చారు. ఆ తరువాత నబీయే కరీం సల్లల్లాహు అలైహి వసల్లం మదీనాకు వచ్చారు. మరల ఇట్లనిరి. నబీయే కరీం సల్లల్లాహు అలైహి వసల్లం మదీనాకు వచ్చినప్పుడు కల్గినంత ఆనందం మదీనా వాసులకు గతంలో ఏనాడు కల్గినట్లు నేను చూడలేదు. బాలలు, బాలికలు కూడ మీరు అల్లాహ్ ప్రవక్త కావున మీరు మా ఇంటికే రండి అని ఆహ్వానించసాగిరి. సీరత్ ఖాతమున్నబీయ్యీన్‌లో హజ్రత్ మిర్జా బషీర్ అహ్మద్ హజ్రత్ ముస్అబ్ బిన్ ఉమైర్‌ను గూర్చి మరల ఇలా పేర్కొన్నారు.

దారే అర్కమ్‌లో విశ్వసించిన వారు కూడ ప్రారంభ ముసల్మానులలో పరగణించబడేవారు. వారిలో ఎక్కువగా చెప్పుకోదగినవారు వీరు. మొదట ముస్అబ్ బిన్ ఉమైర్ రజియల్లాహు తాలా అన్హు, వీరు బనూ అబ్దుద్దార్ తెగకు చెందినవారు. ఎంతో చూడచక్కగా, అందముగా ఉండేవారు. వారి కుటుంబములో వీరే చాలా ప్రియమైన వారిగా భావించబడేవారు. వీరు ప్రస్థానం కంటే ముందు మదీనాకు ఒక ఇస్లామీయ ముబల్లిఘ్‌గా పంపబడిన మహాత్ములు. వీరి ద్వారానే మదీనాలో ఇస్లాం వ్యాపించింది.

ప్రస్థానం చేయుటకు ముందు మదీనాలో మొదటి సారి జుమా నమాజ్ చదివించిన వారు కూడ హజ్రత్ ముస్అబ్ బిన్ ఉమైర్‌గారే. హజ్రత్ ముస్అబ్ రజియల్లాహు తాలా అనుహు రెండవ బైఅత్ అక్బాకు ముందు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం సన్నిదికి చేరుకొని మదీనాలో జుమా నమాజ్ చదివించుటకు అనుమతిని కోరగా, హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం అందుకు అనుమతిని చ్చారు. హజ్రత్ ముస్అబ్ బిన్ ఉమైర్ మదీనాలో హజ్రత్ సఅద్ బిన్ ఖైసమా గృహములో మొదటి జుమా నమాజ్ చదువించారు. హజ్రత్ ముస్అబ్ రజియల్లాహు అనుహు హజ్రత్ అస్అద్ బిన్ జరారను వెంట పెట్టుకొని అన్సార్‌లకు చెందిన అనేక వీధులలో ప్రచారం కొరకు తిరిగేవారు. హజ్రత్ ముసఅబ్ గారి ప్రచారం వలన అనేక మంది అన్సార్‌లు ఇస్లాంను స్వీకరించారు. వారిలో గొప్ప గొప్ప అనుచరులు కూడ గలరు. ఉదా॥ హజ్రత్ సఅద్ బిన్ ముఅజ్, హజ్రత్ ఉబాదహ్ బిన్ బషీర్, హజ్రత్ ముహమ్మద్ బిన్ ముస్లమా, హజ్రత్ ఉసయ్యద్ బిన్ హుజైర్ వంటి వారు గలరు.

అల్లాహ్ తాలా అనుగ్రహం వలన మదీనాలోని ప్రతి ఇంట్లో ఇస్లాంను గూర్చి చర్చించుకోవడం ప్రారంభించారు. ఔస్ మరియు ఖజ్‌రజ్ తెగలకు చెందిన వారు చాలా త్వరగా ఇస్లాంను స్వీకరించడం ప్రారంభించారు. కొన్ని సందర్భాలలో ఒక తెగ వారందరు ఒకే రోజు ఇస్లాంను స్వీకరించిన రోజులు కూడ గలవు. ఈ క్రమంలోనే బనూ అబ్దుల్ అష్అల్ కూడ అదే విధముగా ఒకే సమయంలో అందరు ఇస్లాంను స్వీకరించారు. ఈ తెగవారు అన్సార్‌లకు చెందిన ఒక ప్రముఖ తెగైన ఔస్ భాగస్వాములు. ఆ తెగవారి నాయకుడి పేరు సఅద్ బిన్ మఅజ్. వీరు కేవలం అబ్దుల్ అష్అల్ తెగకు నాయకులుగా కాకుండా

ఔస్ తెగ మొత్తానికి కూడ వీరే నాయకులు. మదీనాలో ఇస్లాంను గూర్చి చర్చించుకోవడం ప్రారంభం కాగానే సఅద్ బిన్ ముఅజ్‌కు చాలా బాధ కల్గింది. అందువలన వారు ఇస్లాంను వ్యాపించకుండా అడ్డుకోవడానికి ప్రయత్నించారు. ఇస్లాం స్వీకరించుటకు ముందు సఅద్ బిన్ ముఅజ్ ఇస్లాంను చాలా వ్యతిరేకించేవారు. వారు తమ మరో సన్నిహితుడైన ఉసైద్ బిన్ అల్ హుజైర్‌తో అస్అద్ బిన్ జరారతో నేను కొద్దిగా దూరంగా ఉంటున్నాను. ఎందుకనగా అతడు ఇస్లాంను స్వీకరించాడు. పైగా అతడు ప్రచారాన్ని ప్రోత్సహిస్తు న్నాడు. కావున నీవు వెళ్ళి ముసఅబ్‌ను అడ్డుకొనుము. మా మధ్యలో ఈ నూతన ధర్మాన్ని ప్రచారం చేయకుము అని నీవు అస్అద్ బిన్ జరారను కాకుండా ముసఅబ్‌ను అడ్డుకొనుము అని సలహా ఇచ్చెను. ఆపై ఈ విధానము మంచిది కాదని అస్అద్ బిన్ జరారకు కూడ నచ్చ జెప్పుము. కావున సఅద్ సూచించినందున వారు ముసఅబ్ బిన్ ఉమైర్ మరియు అస్అద్ బిన్ జరార వద్దకు వెళ్ళిరి. ఆపై ఆగ్రహంతో ముసఅబ్‌ను ద్దేశించి ఇట్లనిరి. నీవు మా వారికి ఎందుకు మార్గభ్రష్టులను చేయుచున్నావు. ఆ పనిని వదిలివేయుము. లేనిచో బాగుండదు అని హెచ్చరించిరి. ముస్అబ్ ఏదేని సమాధానం ఇచ్చుటకు ముందే అస్అద్ నెమ్మదిగా ముసఅబ్‌కు “వీరు తమ తెగలో ఒక గొప్ప ప్రభావము గల నాయకులు. వీరితో చాలా ప్రేమగా, ఆప్యాయతతో సంభాషించుము” అని సలహానిచ్చిరి. ముస్అబ్ వీరికి పవిత్ర ఖుర్ఆన్ సూక్తులను వినిపించెను, ఆ తరువాత ఎంతో ప్రేమగా ఇస్లాం బోధనలను వారికి తెలియ పర్చిరి. ఉసైద్ పైన ఆ బోధనలు ఎంతటి ప్రభావాన్ని చూపాయనగా, వారు వెంటనే అక్కడే ఇస్లాంను స్వీకరించారు. ఆ తరువాత నా వెనుక మా తెగలో మరొక ప్రభావశీలుడైన నాయకుడు గలడు. ఒకవేళ అతడు విశ్వసించినచో మా తెగవారందరు ఇస్లాంను స్వీకరించెదరని తమ అభిప్రాయమును వ్యక్త పర్చిరి. ఏదో ఒక కారణంను చెప్పి సఅద్ బిన్ ముఅజ్‌ను ముస్అబ్ బిన్ ఉమైర్ మరియు అస్అద్ బిన్ జరార వద్దకు పంపించారు. ముస్అబ్ అదే విధముగా పవిత్ర ఖుర్ఆన్ సూక్తులను చదువి వినిపించెను. ఆ తరువాత మనస్సు రంజింప జేయునట్లుగా ఇస్లాం బోధనలను విడమర్చి చెప్పిరి. కొద్ది సమయంలోనే వీరు కూడ ప్రభావితులైనారు. అనగా సఅద్ బిన్ మఅజ్ వారి బోధనలను విని ప్రభావితులైనారు. అలా సఅద్ కూడ సాంప్రదాయ బద్ధముగా స్నానం చేసి కలిమా షహాదత్ చదువెను. ఆ తరువాత సఅద్ బిన్ ముఅజ్ మరియు ఉసయ్యద్ బిన్ అల్ హుజైర్ ఇరువురు కలసి తమ తెగవారి వద్దకు వెళ్ళారు. అక్కడ సఅద్ వారితో ప్రత్యేకముగా అరబి పదాలలో ఓ బని అబ్దుల్ అష్అల్ తెగవారలారా! మీరు నన్ను ఏ విధముగా చూస్తున్నారు? అని ప్రశ్నించెను. అందుకు అందరు ముక్త కంఠముతో మీరు మా నాయకులు, నాయకులు కుమారులు, మీ మాటపై మాకు పూర్తి నమ్మకం గలదని సమాధాన మిచ్చారు. అప్పుడు వారు అలా అయినచో మీరు అల్లాహ్ మరియు అతని ప్రవక్తను విశ్వసించ నంత వరకు మీకు నాకు ఎలాంటి సంబంధము లేదు అని తెల్పి, ఆ తరువాత వారికి ఇస్లాం బోధనలను గూర్చి వివరించారు. ఫలితముగా ఆ రోజు సాయంత్రము కాక ముందే ఆయా తెగల వారందరు ఇస్లాంను స్వీకరించారు. ఆ తరువాత సఅద్ రజియల్లాహు అనుహు మరియు ఉసయ్యద్‌లు కలసి స్వయముగా తమ హస్తాలతో తమ జాతి విగ్రహాలను తీసి పడేసినారు.

హజ్రత్ ముస్అబ్ బిన్ ఉమైర్‌ను గూర్చి చాలా కథనాలు గలవు. కావున నేను రాబోవు జుమాలో హజ్రత్ ముసఅబ్ బిన్ ఉమైర్ గారి ప్రస్తావనను కొనసాగించెదను. ఇన్షా అల్లాహ్.

చదివించాల్సిన రెండు అంత్యక్రియ ప్రార్థనలలో ఒకటి గౌ॥ మలిక్ మునవ్వర్ అహ్మద్ జావేద్ గారిది. వీరి తండ్రి పేరు గౌ॥ మలిక్ ముజఫ్ఫర్ అహ్మద్. వీరు 22 ఫిబ్రవరి తేదీన 84 సం॥ల వయసులో మృతి చెందారు. ఇన్నాలిల్లాహి వ ఇన్నా ఇలైహి రాజివూన్. మలిక్ మునవ్వర్ అహ్మద్ జావేద్ గారి దాద, నానా హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం బైఅత్ చేసి, సహాబా సత్కారము పొందిరి. 10 ఆగస్టు 1983వ తేదీన సమర్పణ కొరకు తమ విన్నపమును హజ్రత్ ఖలీఫతుల్ మసీహ్‌రాబె రహిమహుల్లాహు తఆలాకు పంపిరి. కనుక 18 ఆగస్టు 1983వ తేదీన హుజూర్ వీరి వినతి పత్రాన్ని ఆమోదించారు.

వీరు ప్రభుత్వ ఉద్యోగిగా వున్నప్పటి ఒక సంఘటన తెలుపుతు వీరిట్లనిరి. ఉద్యోగములో వున్నప్పుడు మాకు అధికారిగా వున్న ఒకరు చాలా అసూయ కలిగి వుండెను. తమ మౌల్వీలను తరచుగా సంభాషించుటకు నా దగ్గరికి తీసుకొచ్చేవారు. ఇదే తరహాలో ఒక సారి అప్పటి పెద్ద ధర్మ పండితులైన అల్లామా ప్రొఫెసర్ ఖాలిద్ మహ్మూద్ గారిని నా దగ్గరికి తీసుకొచ్చిరి. వారితో చర్చ మొదలయ్యేను. ఆ ఆలిమ్ నాకు సరియైన సమాధానాలు ఇవ్వలేక నిస్సహాయుడై నప్పుడు మౌల్వీల అలవాటు ప్రకారము కోపముతో దూషించడం మొదలు పెట్టిరి. సమస్య శృతి మించు తుందని అబ్దుర్రహ్మాన్ అను నామము గల నా అధికారి

భావించి నన్ను ఓదారుస్తు నాతో ఇట్లనిరి. మౌలానా గారిట్లంటారు. వీరు అల్లాహ్, ప్రవక్తను, గ్రంధము అనగా పవిత్ర ఖుర్ఆన్‌పై ఎన్నో దౌర్జన్యములు చేశారు. వాటి వలన వీరిని అల్లాహ్ నాశనము చేసేదే. కాని ఎందుకు నాశనము చేయలేదనగా, వీరెందుకు తప్పించుకున్నార నగా వీరు తమ ప్రార్థనలలో బాగా రోధిస్తారు. అహ్మదీయుల భక్తి రోధన ఎల్లప్పుడు వీరికి పనికి వస్తుందని, అల్లాహ్ తఆలా వారి దుఆలను వింటాడని వీరు కూడ ఒప్పుకొంటారు. మనము తప్పు దోవలో వున్నను అల్లాహ్ మన దుఆలనే వింటాడు. అల్లాహ్ తఆలా వీరికి గుణపాఠం కలిగించుగాక!

నేను నాజిర్ ఆలాగా వున్నప్పుడు నాజిర్ జియాఫత్‌గా కూడ వుంటిని. అప్పుడు వీరు నాయిబ్ నాజిర్ జియాఫత్‌గా వుండిరి. జమాఅత్ ధనమును చాలా చింతనతో చూసేవారని నేను గమనించితిని. సత్యము పలుకుటకు ఎన్నడు వెనుకాడేవారు కాదు. నాకు నాయిబ్‌గా వున్నను జమాఅత్ ప్రయోజనము కొరకు ఏదైనా విషయము మంచిదైనచో నేను మరొక విషయము చెప్పినచో సంకోచించకుండా నా అభిప్రాయానికి వ్యతిరేకంగా సలహా ఇచ్చేవారు. ఇది ఇలా చేసినచో బాగుంటుందని అనే వారు. ఇటువంటి విశిష్టత ప్రతి జీవిత సమర్పితునిలో వుండవలెను. అనగా తమ అభిప్రాయమును గౌరవ మర్యాదలతో సరియైన పద్ధతిలో ప్రవేశపెట్టవలెను. ఖిలాఫత్‌తో విశ్వసనీయతలో చాలా గొప్ప సంబంధము కలిగి వుండిరి. అల్లాహ్ తఆలా వారిని కురణించి, క్షమించు గాక! వారి భార్యా పిల్లలకు సహనము, స్థైర్యము కలిగించు గాక! వారి పుణ్యములను వారు కొనసాగించుటకు అల్లాహ్ తఆలా అనుగ్రహించుగాక!

రెండవ అంత్యక్రియ ప్రార్థన గౌ॥ ప్రొఫెసర్ మునవ్వర్ షమీమ్ ఖాలిద్ వల్డు షేఖ్ మహ్‌బూబ్ ఆలమ్ ఖాలిద్ గారిది. వీరు 16 ఫిబ్రవరి 2020వ తేదీన రబ్వాలో సుమారు 81 సం॥ల వయసులో మృతి చెందారు. ఇన్నాలిల్లాహి వ ఇన్నా ఇలైహి రాజివూన్. 1964 సం॥లో హజ్రత్ ఖలీఫతుల్ మసీహిస్సాలిస్ కళాశాలలో మునవ్వర్ షమీమ్ ఖాలిద్ గారి నికాహ్ చదివించిరి. ఆ సందర్భమున హజ్రత్ మిర్జా నాసిర్ అహ్మద్ ఖలీఫతుల్ మసీహిస్సాలిస్ ప్రొఫెసర్ మునవ్వర్ షమీమ్ ఖాలిద్ గారు నాకు అతి దగ్గరి మిత్రువులైన ప్రొఫెసర్ మహ్‌బూబ్ ఆలమ్ ఖాలిద్ గారి కుమారులు. నాకు నా కుమారుల వలె వీరు చిరంజీవులైతారు. మునవ్వర్ షమీమ్ ఖాలిద్ గారు అనేక విశిష్టతలు కలిగి వుండిరి. అన్నిటికంటే మొదటి విశిష్టత వర్తమాన ఖలీఫాతో అమితమైన ప్రేమ, విశ్వాసము, విధేయత కలిగి వుండగా ఖుత్బాలను చాలా శ్రద్ధగా వినేవారు. అనంతరం చాలా విషయములను వెలికి తీసేవారు. నమాజులు, ఉపవాసములుండేవారు. తహజ్జుద్ నమాజ్ సలుపే వారు. ఐదు పూటలు బాజమాఅత్ నమాజ్ చదివే వారు. ధర్మ సేవ, వినయము, విశ్వసనీయత, శ్రమించుట వంటి ప్రత్యేకతలు కలిగి వుండిరి. కళాశాలలో బోధించినప్పుడు ఎంతో ఆప్యాయత, విశ్వసనీయత, ప్రేమతో వ్యవహరించే వారు. నేను కూడ కొంత కాలము వరకు వారి శిష్యువునిగా వున్నాను. ఖిలాఫత్ వ్యవస్థ, జమాఅత్ వ్యవస్థను చాలా గట్టిగా పాటించేవారు. విధేయత వహించేవారు. ఖిలాఫత్ తర్వాత కూడ వారి ప్రవర్తన అసాధారణమైనదిగా వుండెను. అల్లాహ్ తఆలా వారిని క్షమించి, కరుణించు గాక! తమ ప్రియులలో వారికి స్థానము కల్పించుగాక! వారి వారసులు వారి పుణ్యములను కొనసాగింతురు గాక!

*(Summary: Office Nashr-o-Isha'at, ranslation: Incharge Telugu Desk)*

BOOK POST (PRINTED MATTER)

| From, | To, |
|---|---|
| ............................................ | ............................................ |
| ............................................ | ............................................ |
| ............................................ | ............................................ |
| ............................................ | ............................................ |